వృద్ధాశ్రమంలో చివరి రోజులు గడుపుతూ, విదేశాల్లో ఉన్న పిల్లల గురించి, పక్కవారికి గొప్పగా చెప్పుకుంటున్న ఓ వృద్ధుడు తనలో తాను ఇలా అనుకుంటాట్ట.

"నేనేకానీ మళ్ళీ నా పిల్లల్ని పెంచాల్సిన అవకాశం వస్తే...

- వాళ్ళవేలు పట్టుకునడిపిస్తాను - వేలెత్తి చూపను.
- తప్పులు దిద్దటంకన్నా, తప్పులు చేయకుండా చేస్తాను.
- చెప్పిందే చెప్పను, నేను చెప్పింది చేసి చూపిస్తాను.
- చెడ్డ స్నేహితులను వద్దని చెప్పటంకన్నా నేను మంచి స్నేహితుడి నవుతాను.
- తిండి, నీరు నిద్రలతోపాటు పిల్లల్తోకూడా మాట్లాడటం ముఖ్యమని గుర్తిస్తాను.
- ప్రేమ ఎంత గొప్పదో చెప్పను-ప్రేమించి చూపిస్తాను.

ఉద్యోగం వ్యాపారాలకన్నా పిల్లల్ని పెంచే జ్ఞానం అవసరమని, విమానాల్లో ఎగరటం కన్నా పిల్లల్తో గాలిపటం ఎగిరించటంలో ఆనందం అనుభవిస్తాను. పడవల్లో ఓడల్లో తిరగటంకన్నా పిల్లలకు కాగితం పడవలు చేసి ఇచ్చే ఆడుకుంటాను. ఆఫీసు పనెంత ఉన్న ఆప్యాయతను విడిచి పెట్టను. భగవంతుడా!

నాకు వచ్చే జన్మలోనైనా ఈ బుద్ధినియ్యి."

**ఈ పరిస్థితి తమకెప్పుడూ ఎదురుకాకూడదనుకునే తల్లిదండ్రులకోసం**

# గుడ్ పేరెంట్

డా॥ బి.వి.పట్టాభిరామ్ Ph.D

ఎమెస్కో

# విషయక్రమం

ముందుమాట 5

1. పేరెంట్ అంటే ఎవరు? 9

2. పేరెంట్ ఎలా ప్రవర్తించాలి? 27

3. బాల్యాన్ని అర్థం చేసుకోండి 37

4. పిల్లలకు వచ్చే జబ్బులు కాని జబ్బులు 59

5. బాలారిష్టాలు – బలహీనత 79

6. వ్యక్తిత్వ వికాస శిక్షణ 87

7. పేరెంట్స్ చుక్కానిలా ఉండాలి 107

8. చదువులో ఛాంపియన్ చేయడమెలా? 119

9. విద్యతో వినయం – విలువలు 129

10. విజయంవైపు ప్రయాణం 141

11. బి పాజిటివ్ 157

12. విద్యావంతుల్ని చేయండి – విద్యోన్మాదులుగా కాదు 169

13. ఈదేశం ఏమైపోతుందో ఏమో! 177

# 1

# పేరెంట్ అంటే ఎవరు?

**The Single minded, unconditional desire to provide a loving, caring home is Parenting.**

– Oxford Dictionary

**పేరెంటింగ్ అంటే భార్యాభర్తలిద్దరు తమ పిల్లలకు ఒకే ఆలోచనతో షరతులు లేని ప్రేమాభిమానాలు నిరంతరం అందించే ఇల్లులాంటిది.** ఆవు, తన దూడ పాలు తాగిన తరువాతే పాలేరుని దగ్గరకు రానిచ్చినట్లుగా, తల్లిదండ్రులిద్దరూ, తమ పిల్లల్ని అల్లారు ముద్దుగా పెంచటమే పేరెంటింగ్. అల్లారు ముద్దుగా అంటే అడిగినవన్నీ ఇవ్వటంకాదు, ప్రేమాభిమానాలు అందించి, సమాజంలో గౌరవంగా బతకటానికి, నిలద్రొక్కుకోటానికి అవసరమైన విలువలు నేర్పి, తీర్చిదిద్దాలి.

తమ పిల్లలు సమర్థంగా అభివృద్ధి చెందాలంటే, పెద్దలు తగిన శిక్షణనందించాలి. ఆ శిక్షణ పిల్లలకు "శిక్ష"లాగ ఉండకూడదు. ఇటు పెద్దలకు, అటు పిన్నలకు అంగీకారంగా ఉండే పద్ధతులు ఆలోచించి, అవి ఆచరణలో పెట్టాలి. ఒకవిధంగా చెప్పాలంటే ఇది కూడా ఒక రకమైన లావాదేవీలాంటిదే. ఇచ్చుకోవటం, పుచ్చుకోవటం ఇరుపక్షాలకు అంగీకారంగా ఉండాలి. ఈ లావాదేవీల్లో అంగీకారం, ఆనందం ఎప్పుడూ ఉంటాయి, అదే పేరెంటింగ్‌లోని మాధుర్యం. గెలుపు ఓటముల ప్రసక్తి లేదు.

## సమాజంలో మార్పులు

మనోవిజ్ఞాన శాస్త్ర నిపుణులు, సామాజిక శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, వైద్యులు, ఉపాధ్యాయులు, అందరూ అంటున్న మాట ఒకటే. “ఈ ప్రపంచం మారిపోయింది, కాలం మారిపోయింది, పిల్లలు చెప్పినమాట వినటంలేదు, హింస సెక్స్ ఎక్కువయ్యాయి. సినిమాలు టీవీలు పాడుచేస్తున్నాయి” అంటారు. నిజానికి చూట్టూ ప్రపంచం ఎంత మారినా, కుటుంబ వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పిల్లలందరూ బాగుంటారు. కానీ ఈ మధ్య కాలంలో అధికశాతం కుటుంబాల్లో సమస్యలు పెరుగుతున్నాయి. పల్లెలనుండి పట్టణాలకు వలస, పారిశ్రామికీకరణ, ఉమ్మడి కుటుంబాలు చిక్కిశల్యమై చిన్న కుటుంబం కావటం, సలహాలిచ్చే పెద్దవారిని వృద్ధాశ్రమాలకు పంపటం, టెలివిజన్ల ప్రభావం, ఆధునికపోకడలు, రౌడీలకు పట్టం, కబ్జాదారులకు కనకవర్షం... ఇలా అనేక కారణాలు ఉన్నాయి.

ఇవన్నీ సామాన్య కుటుంబానికి తట్టుకునే శక్తి లేదు, అయినా తప్పటం లేదు. దాంతో రాగద్వేషాలు, కోపం, అనుమానం పెరుగుతున్నాయి. పెద్దలు కూడా సంయమనం కోల్పోయి మాట్లాడుతున్నారు. దానివలన కమ్యూనికేషన్స్ దెబ్బతింటున్నాయి. ఇక సినిమాలు, హింస సరేసరి.

ఇటువంటి పరిస్థితిలో కుటుంబంలో పేరెంట్స్, పిల్లలమధ్య ఒక తెలియని, గుర్తించని గ్యాప్ ఏర్పడుతుంది. తాము ఆధునిక ప్రపంచపు ఊబిలో పడి పోతున్నామని గుర్తించలేక ఒకరినొకరు అర్థంచేసుకోలేకపోతున్నారు. “మా పిల్లలు మా మాటలు వినటల్లే”దని పెద్దలు, “మా పెద్దలు మమ్మల్ని అర్థం చేసుకోవటం లే”దని పిల్లలు వాపోతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం ఉందా? ఎందుకు లేదు? చాలా వున్నాయి.

## పేరెంట్ అంటే ఎవరు?

పేరెంట్ అంటే తల్లి, తండ్రి అని మనం అనుకుంటాం. కరక్టే. కానీ ఈ పాత్రతోపాటు పోషించవలసిన పాత్రలు మరో పది ఉన్నాయి. అవి కూడా సమయం, సందర్భాన్నిబట్టి సమపాళ్ళలో పోషించాలి. అవేమిటంటే

1. స్నేహితుడు
2. విలువలు నేర్పే బోధకుడు

3. సలహాదారుడు

4. దండన, బహుమతి (Reward and Punishment) అమలుపరిచేవ్యక్తి

5. మార్గదర్శి

6. సంరక్షకుడు

7. వినోదం కలిగించే వ్యక్తి 8. సున్నిత విమర్శకుడు

9. తాత్త్వికుడు

10. ఆరోగ్య సూచనలు అందించే ఆత్మీయుడు.

ఈ పది పాత్రల్లో ఏదో ఒకటి ఎప్పుడో ఒకప్పుడు పోషించవలసిన పరిస్థితి వస్తుంది. అది సమర్థంగా చేయటానికి సిద్ధంగా ఉండాలి. అలా కాకుండా కేవలం విమర్శలు చేసినా, పక్కవారితో పోల్చినా, హేళనగా మాట్లాడినా, నలుగురిలో చిన్నబుచ్చినా ఆ తల్లిదండ్రులు తరువాత తమ వృద్ధాప్యంలో విపరీత పర్యవసానాలు ఎదుర్కోవలసిరావచ్చు.

## పిల్లల ప్రవర్తనకు కారణం తల్లిదండ్రులా? తర్ఫీదా?

***(Nature vs Nurture)***

- ★ వాడు అచ్చుగుద్దినట్లు వాళ్ళ నాన్నలా ఉంటాడు.
- ★ ఆ పిల్ల నాన్న నోట్లోంచి ఊడిపడ్డట్లుంటుంది.
- ★ ఆ అబ్బాయికి వాళ్ళమ్మలాగే గిరజాల జుట్టు.
- ★ ఆ పిల్ల కళ్ళు వాళ్లమ్మలాగే గుండ్రంగా ఉంటాయి.

ఇలాంటి మాటలు మనం ప్రతి ఇంటా వింటూనే ఉంటాం. ఈ దేశమే కాదు, ఏ దేశంలోనైనా ఇలాగే అనుకుంటారు... మరి

- ★ తండ్రి కలక్టరైతే కొడుకు కలక్టరవటం లేదేం?
- ★ తండ్రికి అక్షరం ముక్కరాకపోయినా కొడుకు అంతరిక్షంలోకి ఎలా వెళ్తున్నాడు?
- ★ తల్లికి మహాభక్తి ఉంటే కూతురికి ఎందుకు లేదు?